

కవాడిగూడ సింగాడికుంటలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, లక్ష్మణ్, కృష్ణ, భాస్కర్

● జాతీయ పతాకాన్ని ఎగుర వేసిన ఎంపీ అనిల్‌కుమార్

కవాడిగూడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కవాడిగూడ డివిజన్ సింగాడికుంటలో కాంగ్రెస్ నగర నాయకుడు పీ లక్ష్మణ్ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ఎగురవేశారు. ఇందిరాపార్కు చౌరస్తాలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎం నాగేష్ ముదిరాజ్ ఎగురవేశారు. దోమలగూడ తాళ్లబస్తీ అధ్యక్షుడు ఎ.ప్రభాకర్ గంగపుత్ర ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కవాడిగూడ కార్పొరేటర్ జీ రచనశ్రీ, మాజీ కార్పొరేటర్ టి రవీందర్ కవాడిగూడలో ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తెలంగాణ పంచాయితీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు , తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.



కట్టమైసమ్మ దేవాలయంలో లక్షపుష్పార్చనతో పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ గౌతమ్‌కుమార్ పటేల్, ఈవో సాంబశివరావు తదితరులు

కట్టమైసమ్మ అమ్మవారికి లక్ష పుష్పార్చన

కవాడిగూడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం సందర్భంగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ అమ్మవారు శుక్రవారం శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆ తర్వాత సామూహిక లక్షపుష్పార్చన నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ గోల్కొండ గౌతమ్‌కుమార్ పటేల్, ఆలయ ఈవో సాంబశివరావు, ఆలయ ప్రధాన అర్చకులు సాత్వికశర్మ, సీనియర్ అసిస్టెంట్ సతీష్‌లు పూజలు చేశారు. ఉదయం తెల్లవారుజాము నుంచే ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు.



కళాకారులను సత్కరిస్తున్న అతిథులు

అలరించిన సంగీత సాహిత్య సమ్మేళనం

చిక్కడపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శాస్త్రీయ సంగీత గాయకుడు శ్రీనివాస్‌యాదవ్ అన్నమయ్య త్యాగరాజస్వామి తదితర వాగ్గేయకారుల సంకీర్తనలు కృతులను మధురాతిమధురంగా ఆలపించారు. త్యాగరాయగానసభలో శాస్త్ర సంగీత సాహిత్య సమ్మేళనం వెంపటి లక్ష్మీశ్రీనివాస్ శాస్త్రి స్మారక నిధి ఆధ్వర్యంలో జరిగింది. కాగా, ప్రఖ్యాత నాట్యాచారులు వెంపటి చినసత్యం కుమార్తె ప్రముఖ నాట్యగురువు బాలాత్రిపురసుందరి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనలో పలు అరుదైన అంశాలు వాగ్గేయకారుల కీర్తనలు చూడముచ్చటగా ప్రదర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్ డా.కోమల్ కపూర్ మాట్లాడారు. దేశం అతిపురాతనమైన సంస్కృతికి నిలయమన్నారు. వంశీ రామరాజును కళారత్న బిరుదుతో సత్కరించారు. ఈశ్వరప్రసాద్, శ్రీనివాస్‌యాదవ్, బాలాత్రిపురసురందరిలను నృత్యశిరోమణి, అభినవ సంకీర్తన ఆచార్య, కూచిపూడి కళారత్న బిరుదులతో సత్కరించారు. సంస్థ స్థాపకులు వెంపటిలక్ష్మి, నారాయణశర్మ పాల్గొన్నారు.

19 నుంచి సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు

నల్లకుంట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 19, 20, 21వ తేదీలలో కేరళ త్రివేండ్రంలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు జరుగుతున్నాయని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్‌కుమార్‌లు వెల్లడించారు. శుక్రవారం నగరంలోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం

79వ స్వాతంత్య్ర దినోత్సవం వేడుకలు.. ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, సామాజిక సేవా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



రాంనగర్‌లోని తన నివాసం ఎదుట కుమార్తె విజయలక్ష్మితో కలిసి జాతీయ పతాకం ఎగురవేస్తున్న మాజీ గవర్నర్ దత్తాత్రేయ



విద్యానగర్ బీసీ భవన్ వద్ద జాతీయ పతాకం ఎగురవేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు



బాగ్‌అంబర్‌పేటలోని తన నివాసం వద్ద జాతీయ పతాకం ఎగురవేస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, శ్రీకాంత్‌గౌడ్



గాంధీనగర్‌లో జాతీయజెండాను ఎగురవేస్తున్న టీజేఎస్ అధ్యక్షుడు కోదండరామ్, పార్టీ నేతలు శ్రీనివాస్, రవీందర్ యాదవ్



అశోక్‌నగర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న వేడుకల్లో ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ అరుణాజయేందర్‌బాబు, యాదగిరిగౌడ్



బాగ్‌లింగంపల్లిలో.. జాతీయ పతాకం ఎగురవేస్తున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి తదితరులు



ముషీరాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివముదిరాజ్ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, నేతలు



బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు గౌతంరావు తదితరులు



బీజేపీ ముషీరాబాద్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సుప్రియానవీన్ గౌడ్



గోల్నాక డివిజన్ అన్నపూర్ణనగర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్, గాస్పెల్ చర్చి ఫాస్టర్ సుధాకర్, యూత్ ఫాస్టర్ వరకుమార్ బీఆర్ఎస్ నాయకులు



కాచిగూడ డివిజన్ అభివృద్ధి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ ఉమాదేవి



గోల్నాక డివిజన్ న్యూగంగానగర్‌లో నిర్వహిస్తున్న వేడుకల్లో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ తదితరులు



సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద జాతీయజెండాను ఎగురవేస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, వినయ్‌కుమార్



నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో...



అంబర్‌పేటలోని రాచకొండ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. - హైదరాబాద్ సిటీ, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి)

బ్రాహ్మణ సేవాసమితి జిల్లా నూతన అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల ఎన్నిక



గంప రామారావు శర్మ, దేవులపల్లి బాలచంద్ర శర్మ

నల్లకుంట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా గంప రామారావు శర్మ, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి బాలచంద్రశర్మలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు వెల్లడించారు. శుక్రవారం నల్లకుంటలోని సేవా సమితి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

ముషీరాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): బీజేపీని మరింత బలోపేతానికి కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ అన్నారు. ప్రధాని మోదీ తన పాలనలో దేశాన్ని సమగ్ర అభివృద్ధి పరుస్తూ ఆదర్శ ప్రధానిగా నిలిచారని అన్నారు. ముషీరాబాద్ డివిజన్ బాపూజీ నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు కంచి ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

'హామీల అమలులో విఫలం'

రాంనగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : వీఎస్టీ కార్మికులకు ఇచ్చిన హామీలను వీఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరావు అమలు చేయడంలో విఫలమయ్యారని వీఎస్టీ వర్కర్స్ యూనియన్ నాయిని నర్సింహరెడ్డి, గ్రూప్ కార్మిక నాయకులు రవీందర్‌యాదవ్, కృష్ణలు ఆరోపించారు. శుక్రవారం వీఎస్టీ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులకు కంపెనీ షిఫ్టింగ్ అలవెన్స్ 4 వేల రూపాయలు, నాలుగు ఇంక్రిమెంట్లు ఇస్తామని వీఎస్టీ ఎన్నికల్లో హామీ ఇస్తే సంజీవరెడ్డిని గెలిపించుకున్నామన్నారు. ఇప్పుడు 4 నెలలైనా అమలుకు నోచలేదన్నారు. లేనిపక్షంలో వీఎస్టీ వర్కర్స్ యూనియన్ నాయిని నర్సింహారెడ్డి గ్రూప్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

న్యూస్‌పేపర్స్ హాకర్స్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

చిక్కడపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్య్రదినోత్సవం సందర్భంగా చిక్కడపల్లి న్యూస్‌పేపర్స్ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. శుక్రవారం చిక్కడపల్లిలో ఈ వేడుకలు నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. వార్తాపత్రికల సంఘం అధ్యక్షుడు ఎస్. లక్ష్మణ్‌కుమార్, సురేందర్, కిరణ్, హేమంత్, మల్లేష్ గౌడ్, ఆర్. మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా మల్లేష్‌గౌడ్

రాంనగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్‌గౌడ్ నియమితులయ్యారు. అనంతరం ఆయన చిక్కడపల్లిలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. రెండవ సారి తనకు ఈ అవకాశం లభించిందన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, జూపల్లి కృష్ణారావు, టీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ట్యాంక్‌బండ్‌లో పాపన్న విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. 18న జరిగే పాపన్న జయంతి వేడుకల్లో గౌడ కులస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రతీఒక్కరు సోదరభావం, ఐక్యతతో ఉండాలి

రాంనగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ప్రతీఒక్కరు సోదరభావం, ఐక్యతతో ఉండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కొంత మంది మతఛాందసవాదులు ప్రజల మధ్య విబేధాలు సృష్టించేందుకు పాల్పడుతున్నారన్నారు. వాటిని నివారించాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో శ్యామల ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ 5వ వార్షికోత్సవం జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపకుడు శ్యామల ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఇశ్రాయేలు అత్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసాచారి, సీనియర్ జర్నలిస్టు, యాంకర్ బి.రామారావు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత మార్గరేట్, ట్రస్ట్ సభ్యులు సోలమాన్‌రాజ్, అనితలు హాజరై మాట్లాడారు. పేదలను ఆదుకోవడంలో శ్యామల ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ట్రస్ట్ వార్షికోత్సవం సందర్భంగా 25 మంది ప్రముఖులను సత్కరించారు.